విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 13 అక్టోబరు 2025 8 పేజీలు

ఉద్యమంలో విరబూసిన ఎర్రమందారాల ఆత్మీయ కలయిక

గుంటూరు నగరం బ్రాడీపేటలోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో శతవసంతాల కమ్యూనిస్టు ఉద్యమంలో విరబూసిన ఎర్రమందారాల ఆత్మీయ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ కె.నారాయణ, షేక్ బుడే, గూడవల్లి నాగేశ్వరరావు, కొండా శివరామిరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, రాష్ట్ర, జిల్లా, నగర పార్టీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో రూ.300 కోట్లు ఆదా

-జిల్లాలో ప్రతికుటుంబానికి రూ 12వేలు మేలు

-13 నుంచి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: సూపర్ జీఎస్టీతో ప్రతి కుటుంబానికీ, వ్యాపారానికీ ఎంతో మేలు జరుగుతుందని జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు జరుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించే క్రమంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ -మిగతా 2 లో ...

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

తురకపాలెంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం.. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తురకపాలెం తరహాలో అనారోగ్యాలు ప్రబలినప్పుడు కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందని, మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.



తురకపాలెంలో జరిగిన ఆకస్మిక మరణాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందిస్తూ మరణించిన ఒక్కో వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తో కలిసి మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ తురకపాలెంలో దురదృష్టవశాత్తు -మిగతా 2 లో ...

అమ్మాయిల్లో ఎదిగే శక్తిని నూరిపోసే బాధ్యత తల్లిదండ్రులదే

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ, ఎదిగే శక్తిని నూరిపోసే బాధ్యత తల్లిదండ్రులదేనని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. కమ్మజన సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులో జరిగిన 23వ తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ అబ్బాయిలతో సమానంగా అమ్మాయిల చదువు, ఉద్యోగ అవకాశాలను ప్రోత్సహించాలన్నారు. ఆర్థిక అవగాహన ఉండాలని, ఆర్థిక స్వేచ్ఛ కలిగిన అమ్మాయిలు తమ జీవితాన్ని స్వయంగా నిర్ణయించుకునే శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పొందుతారని చెప్పారు. తల్లిదండ్రుల ఆదర్శాలు, ఆశయాలు నిలబెట్టే ఆడపిల్లనూ వారసురాలిగా -మిగతా 2 లో ...

అమరావతి కేంద్రంగా యోగా అకాడమీ - 3

వాగ్దానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం : కొనకళ్ల-4

వణికిస్తున్న 'మెలియాయిడోసిస్' వ్యాధి - 7

దీపం కొడిగడుతోందా..?

విశాలాంధ్ర, విస్సన్నపేట : గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ హామీల్లో దీపం 2.ఒ(మహాశక్తి) ఒకటి. ఈ పథకం ప్రకారం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పథకం ప్రకటించిన తొలి మూడు మాసాల్లో ఒకసారి సిలిండర్ బుక్ చేసుకున్న వారికి తొలి విడతగా వారు చెల్లించిన నగదును నేరుగా లబ్ధిదారుని ఖాతాకు జమ చేస్తామని ఆనాటి అధికారులు అవగాహన కల్పించారు. తొలి రెండు సిలిండర్లకు నగదు జమ చేసిన ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు నెల తరువాత ఇవ్వవలసిన మూడవ సిలిండర్ నగదు జమలో జాప్యం

నగదు జమలో జాప్యం ఎదురుచూపుల్లో లబ్ధిదారులు

నెలకొనటంతో పేద కుటుంబాల్లో పథకం అమలు తీరుపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఆగస్టు నెల మొదటి వారం నుంచి విస్సన్నపేట మండలంలో గ్యాస్ ఏజన్సీల నుంచి నగదు చెల్లించి సిలిండర్లు తీసుకున్న పలువురు లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ కాలేదు. తమ ఖాతాల్లో నగదు ఎందుకు జమ కాలేదని పెద్దసంఖ్యలో లబ్ధిదారులు గ్యాస్ ఏజన్సీల వద్దకు వెళ్లి ఆరా తీయగా, ప్రభుత్వం నుంచి సంబంధిత మొత్తం విడుదల కాలేదని ఏజన్సీల సిబ్బంది సమాధానమిస్తున్నారు. నెలరోజుల క్రితం సిలిండర్ తీసుకున్నా, ఇప్పటికీ తమ ఖాతాకు నగదు రాలేదని, ఎందుకు రాలేదనే విషయం తనకు అర్థం -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

దీపం కొడిగడుతోందా..?

కావటంలేదని ఒక మహిళ వాపోయారు. ఈ విషయమై స్థానికంగా ఉన్న ఒక గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులను విచారించగా, తొలి రెండు విడతల్లో వేగవంతంగా లబ్ధిదారులకు నగదు జమ జరిగిందన్నారు. తాజాగా మూడవ విడతకు సంబంధించి పథకం అమలులో కొంత జాప్యం నెలకొన్న మాట వాస్తవమే కానీ, అందరికీ నగదు జమ చేసే దిశగా ప్రభుత్వం ఉన్నతాధికారులతో కూడిన ఒక కమిటీని నియమించి, చర్యలు చేపడుతోందని వివరించారు.

జీఎస్టీ 2.0తో రూ.300 కోట్లు ఆదా

ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని పున్నమిఘాట్ - బెరం పార్కులో జరిగే గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్‌పై కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో కలిసి ఆదివారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాణిజ్యం, వినోదానికి వేదికగా నిలిచే షాపింగ్ ఫెస్టివల్‌లో వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, హస్తకళాకారులు, ఇలా వివిధ వర్గాలవారు తమ స్టాళ్లను ఏర్పాటుచేసుకొని బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు జీఎస్టీ ప్రయోజనాలు కల్పించడంతో పాటు దీపావళి పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు ప్రకటిస్తాయన్నారు. మెగా లక్కీ డ్రాలతో పాటు ఉత్తమ స్టాళ్లకు అవార్డులు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసే ఈ ఫెస్ట్‌లో జీఎస్టీ సంస్కరణల ఫలాలపై మేధోమథన చర్చలు, సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ వాటర్ హీటర్లు, కుట్టు మిషన్లు, వాకీటాకీలపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ నేడు 5 శాతానికి తగ్గిందని అదేవిధంగా సబ్బులు, టూత్‌పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. హస్తకళల ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్‌పై 12 శాతం ఉన్న జీఎస్టీ అయిదు శాతానికి తగ్గిందని చెప్పారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై సమాచారం పొందాలన్నా, ఎవరైనా పాత ధరలకే వస్తువులు అమ్ముతున్నా కలెక్టరేట్‌లోని 9154970454 కమాండ్ కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ జహీర్, అసిస్టెంట్ కమిషనర్ ప్రజ్ఞా రాధిక, జిల్లా పరిశ్రమల అధికారి పి.మధు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కొన్ని మరణాలు సంభవించాయి. మెలియోయిడోసిస్ వ్యాధి అనేది తెలియకుండా వ్యాపించింది. దానివల్లే ఈ మరణాలు సంభవించాయి అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన లేక కొందరు ప్రైవేటు హాస్పిటల్‌కి వెళ్లి, డయాగ్నోసిస్ ఆలస్యం కావడం వలన పరిస్థితి చేయి జారిపోయిన ఘటనలు ఏర్పడ్డాయి అన్నారు. కొద్దిరోజుల క్రితమే మరో మహిళ కూడా ఈ తురకపాలెంలో మరణించడం జరిగింది అయితే, ఆమె వేరే అనారోగ్య కారణాల వల్ల చనిపోయినప్పటికీ మానవతా దృక్పథం కొద్దీ ఆమెకు కూడా సహాయం అందించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా.విజయలక్ష్మి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అబ్జర్వర్ వందనాదేవి, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల్లో ఎదిగే శక్తి బాధ్యత తల్లిదండ్రులదే

సమాజం గుర్తించాలని, బాలికలకు చదువు అవసరంతో పాటు వారు ఎదిగిన తర్వాత ఆర్థిక స్వేచ్ఛ ఉండాలన్నారు. ఇంటిలో ఆడపిల్లలతో తల్లిదండ్రులు కేటాయించే సమయం పెరగాలని, వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు పంచుకున్నప్పుడే మూడో వ్యక్తుల ప్రమేయం తగ్గుతుందనేది అందరూ తెలుసుకోవాలన్నారు. శారీరక, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే మహిళ అన్ని రంగాలలో ఎదగగలదని చెప్పారు. అమ్మాయిలు ఇళ్ళల్లో చిన్నచిన్న విషయాలకు కాకుండా తమ రక్షణకు, ఎదుగుదలకు మొండితనం చూపడంలో తప్పేమీలేదన్నారు. నేటి సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని, ఆన్లైన్ పరిచయాల పట్ల బాలికలు స్వయం నియంత్రణతో మెలగాలన్నారు. సోషల్ మీడియా ఎంత అవసరమో అంతే వాడుకోవాలని, శృతిమించితే సమస్యలు వస్తాయని హెచ్చరించారు. బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడే వారి చర్యలకు భయపడి మానసిక వత్తిడికి గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కోరాలని ఆమె పిలుపునిచ్చారు. కమ్మజన సేవాసమితి పాలకవర్గం తరఫున రాయపాటి శైలజకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్ క్రిష్ణ, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, పారిశ్రామికవేత్తలు చుక్కపల్లి రమేష్, నూతక్కి రామకృష్ణ ప్రసాద్, చల్లా రాజేంద్రప్రసాద్, బౌద్ధతత్త్వ వేత్త డాక్టర్ మల్లెంపాటి సాంబశివరావు, కమ్మజన సేవాసమితి పాలకవర్గ సభ్యులు, వసతి గృహ విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంజె నాయుడు హాస్పిటల్స్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : నగరంలోని ఎంజె నాయుడు హాస్పిటల్ లో హాస్పిటల్39 వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర లాంఛనంగా ప్రారంభించారు అనంతరం రోగులకు అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎముకల సాంద్రత పరీక్షణ కూడా మంత్రి కోళ్లు రవీంద్ర ఈ సందర్భంగా చేయించుకున్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎంజాయ్ నాయుడు హాస్పిటల్ 39వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్పొరేటు వైద్యం ప్రస్తుత పరిస్థితుల్లో పేదలకు అందని ద్రాక్షగా ఉందని సీఎం చంద్రబాబు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎం జె నాయుడు హాస్పిటల్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ చైర్మన్ ఎంజె నాయుడు , మేనేజింగ్ డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతో గత 39 సంవత్సరాలుగా అనేక ప్రపంచ స్థాయి అధునాతన వైద్య విధానాలతో నగర ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఏ 'ఎమ్ఆర్ఐ' అయినా 3వేల రూపాయలకే రేడియాలజిస్ట్ రిపోర్టుతో పాటు అందిస్తున్నామని, వరల్డ్ క్లాస్ ఆర్థోపెడిక్ ట్రీట్మెంట్ ను అతి తక్కువ ఖర్చుకే అందిస్తున్నామని చెప్పారు. ఉచితంగా టెస్టులు నిర్వహించి మందులను అందజేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

రావి కృష్ణారావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులుగా ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎన్టీఆర్ జిల్లా వాకర్స్ నాయకులు రావి కృష్ణారావుకు ఘన సన్మానం చేశారు. జిల్లాకు చెందిన వాకర్స్ క్లబ్ ల ఆధ్వర్యం లో ఘన సన్మాన కార్యక్రమం ఫాస్ట్ గవర్నర్ చిన్నం రామకృష్ణ ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ గా అధ్యక్షత వహించారు. తొలుత వాకర్స్ ఇంటర్నేషనల్ పాస్ట్



అధ్యక్షులు డాక్టర్ ఎం.వి రావు,మురళి మోహన్, ఫాస్ట్ గవర్నర్లు ప్రకాశరావు,గంగాధర్,ఎలెక్ట్ గవర్నర్ కే శ్రీనివాస్ రాజు, నగరానికి చెందిన పలు వాకర్స్ అసోసియేషన్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొని రావి కృష్ణా రావు ను ఆర్ సి గా ఏకగ్రీవం గా ఎన్నికైన చిన్నం రామకృష్ణ లను ఘనంగా సత్కరించి,అభినందలు తెలిపారు,ఈ సందర్భంగా రావి కృష్ణారావు తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు,రాబోయే రోజుల్లో వాకర్స్ క్లబ్ ల ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేసి బలోపేతం చేస్తామని తెలిపారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి

విశాలాంధ్ర-ఏ కొండూరు : పేద మధ్యతరగతి ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వారికి చేదోడు వాదోడుగా అందించే ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు వరం అని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికెపూడి శ్రీనివాసరావు అన్నారు ఆదివారం తిరువూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట తిరువూరు మండలలకు చెందిన 50 మంది లబ్ధిదారులకు రూ 23 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులతోపాటు లబ్ధిదారులు పాల్గొన్నారు

సమస్యలతో సతమతమవుతున్న బంజారా ప్రజలు

- కోర్ర జగన్నాథం ఆవేదన

విశాలాంధ్ర-విజయవాడ: దేశానికి స్వతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న బంజారాల బ్రతుకులు మారలేదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు కోర్ర జగన్నాథం ఆవేదన వ్యక్తం చేశారు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎం.వి. వి. కే. భవన్ లో రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాధ రావు , జాతీయ కమిటీ నాయకులు పి.ఎల్. రవీందర్ నాయక్ లచే నూతనంగా ఎన్నికైన నాయకులచే ప్రమాణం చేయించారు. అనంతరం జగన్నాథం మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి బంజారాలలో ఐక్యమత్యం అవసరమని భవిష్యత్తు తరాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ చక్రి నాయక్, ప్రధానకార్యదర్శి జటావత్ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 15లక్షల మంది ఉన్న బంజారా ప్రజల తరుపున వినిపించేందుకు చట్టసభలలో నాయకులేరని వాపోయారు. రాష్ట్రంలో ఉన్న బంజారాలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. అనేక తండాలకి రోడ్లు సౌకర్యం లేవని, అనేక తండాలలో త్రాగునీటి సమస్య, సెల్ టవర్స్ సదుపాయం లేకపోవడం బంజారాల పట్ల ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. సమస్యలను సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని కోరారు. తోను అలాగే గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లే విధంగా మా నూతన కార్యవర్గం కార్యాచరణ చేసి త్వరలో బంజారా ప్రజల సమస్యలను వారితో చర్చిస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్స్ బీబీవీ నాయక్ , బద్దే నాయక్ , డాక్టర్ బాలాజీ నాయక్, జటావత్ బాలాజీ నాయక్ , బానోత్ శ్రీనివాస్ నాయక్, భుఖ్య శ్రీనివాస్ నాయక్ , లాల్యా నాయక్‌లతో పాటు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నగరంలో కే రాంపు చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : దీపావళి కానుకగా కె ర్యాంప్ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని కుటుంబ 1 పైఆ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించవచ్చని మీరు కిరణ్ అబ్బవరం తెలిపారు. కే ర్యాంప్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా బందర్ రోడ్ లోని ఒక హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ చిత్రంలో ఊర మాస్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులను అలరించేందుకు ఈనెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. సినిమా మొత్తం ఆశ భరితంగా ఉంటుందని ప్రేమ సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు. ఈ సినిమాలో పంచ్ డైలాగులు అదిరిపోయే ఇమిటేషన్లు యాక్షన్ సన్నివేశాలు థియేటర్లో ప్రేక్షకులు కచ్చితంగా విజిల్స్ వేస్తారని తెలిపారు. ఈ సినిమాలో యుక్తి తరేజ హీరోయిన్గా నటిస్తుందని హీరోయిన్ తో వచ్చే రొమాంటిక్ సన్నివేశాలు ఏ విధమైన అసభ్యకరంగా ఉండవని కథలో ఒక భాగం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది దీపావళి కి విడుదల చేసిన కా చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేశారని అలాగే ఈ దీపావళికి విడుదల కానున్న కె ర్యాంప్ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేసి తనను ఆదరించాలని ఆయన కోరారు. చిత్ర ప్రమోషన్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. చేతన్ భరద్వాజ్ తన మూడో చిత్రానికిసంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారని ఆయన సంగీత దర్శకత్వంలో వచ్చిన సినిమాలన్నీ విజయం సాధించాయని అన్నారు. ప్రేక్షకులు పైరసీని ప్రోత్సహించకూడదని సినిమాను థియేటర్లలో మాత్రమే చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అమరావతి కేంద్రంగా యోగా అకాడమీ

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో నిర్వహించిన 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్‌షిప్ తమలో కొత్త ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని నింపిందని అదే స్ఫూర్తితో అమరావతి కేంద్రంగా యోగా అకాడమీ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం టీచర్స్ కాలనీ సాయిబాబా టెంపుల్ స్ట్రీట్‌లో ఉన్న సాయి జ్యూయల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో 6వ యోగాసన ఛాంపియన్ షిప్ 2025-26 పోటీలు సబ్ జూనియర్స్ 10 నుండి 14 సంవత్సరాల బాల బాలికలకు అనంతపురం జిల్లాలో డిసెంబర్ 12,13,14 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఇందులో పాల్గొంటారని తద్వారా రాష్ట్ర పోటీల్లో గెలుపొందిన విజేతలు జనవరి 5,6,7,8 తేదీల్లో యోగాసనా భారత్ పేరిట మహారాష్ట్రలో జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్ 28, 29, 30 అక్టోబర్ 1 తేదీల్లో విజయవాడలో నిర్వహించిన 6వ జాతీయ యోగాసనా చాంపియన్‌షిప్ 2025-26 జూనియర్స్ మరియు సీనియర్ సి లో హ్యాండ్ బ్యాలెన్స్ ఆసనాల్లో మహిళ విభాగంలో నెల్లూరుకు చెందిన పి.ప్రసూనకు స్వర్ణం, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఎ.సుజాతకు రజిత పతకం లభించాయన్నారు. అలాగే

చత్తీస్‌ఘడ్‌లో సెప్టెంబర్ 13,14,15,16 తేదీలలో నిర్వహించిన సీనియర్ ఏ మహిళా విభాగంలో విజయవాడకి చెందిన శిరీషకు ప్రథమ బహుమతి వచ్చిందన్నారు.

నేటి నుండి పోలీస్ నేషనల్ యోగాసన పోటీలు

ఈ నెల13 నుండి 18 వరకు పోలీస్ నేషనల్ యోగా సన పోటీలు- 2025-26 అమరావతిలో విట్ యూనివర్సిటీలో జరుగుతాయని తెలిపారు. ఈ గేమ్స్‌ను రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో డీజీపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా సోమవారం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఇందులో యోగాసనా భారత్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున న్యాయనిర్ణేతలు, టెక్నికల్ ఆఫీషియల్స్‌ను పంపించి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను మన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని ఈ సందర్భంగా గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. యాపిల్ ఎలివేటర్స్ తరఫున విజేతలకు రూ.5వేలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు.

ఉపాధ్యాయ ఉద్యమ నేత ఎన్‌హెచ్ ఎల్ కాంతారావు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర మచిలీపట్నం : ఎస్టీయూ రాష్ట్ర టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి, కృష్ణా జిల్లా కార్యదర్శి, అధ్యక్షులుగా పనిచేసిన కాంతారావు విశాఖపట్నంలో తన కుమార్తె నివాసంలో అకస్మాత్తుగా మృతి చెందారు. కాంతారావు మచిలీపట్నం చిట్టా బాలకృష్ణ శాస్త్రి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ జిల్లాలో ఉపాధ్యాయ సంఘం నిర్మాణంలో విశేషంగా కృషి చేశారు ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యాయుల పరిష్కారం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి వద్దకు తీసుకుని వెళ్లి వారి సమస్యలు పరిష్కరించడమే కాక తన సొంత సొమ్ములతో భోజనం వసతులు కల్పించేవారు. మచిలీపట్నం కమ్యూనిస్టు పార్టీ పునర్నిర్మాణంలో విశేష కృషి చేశారు. మచిలీపట్నంలోని సిపిఐ కార్యాలయం మోదుమూడి శ్రీహరి రావు భవనం కమిటీ కార్యదర్శిగా కార్యాలయం ఏర్పడే వరకు ఆయన కృషిచేసి భవనం నిర్మాణానికి కావాల్సిన నిధులను మచిలీపట్నంలోనే వసూలు చేసి భవన నిర్మాణం కొరకు ఆయన కృషి చేశారు. ఆయన ఆకస్మిత మృతికి సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, మహిళా సమాఖ్య నాయకురాలు దేవా భక్తుని నిర్మల, నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, ఏఐటియుసి నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు తదితరులు సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబం సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎన్హెచ్ఎల్ కాంతారావు పార్టీ నిర్మాణానికి, ఉపాధ్యాయ సంఘం నిర్మాణానికి అవిశ్రాంతంగా కృషి చేశారు.

పాఠశాల కాపలాదారు ఆకస్మిక మృతి

విశాలాంధ్ర, విస్సన్నపేట : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో రాత్రి కాపలాదారుగా తాత్కాలిక ఉద్యోగం చేస్తున్న వ్యక్తి శనివారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. గ్రామానికి చెందిన గొల్లపల్లి రామారావు (52) గతంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసి, అనారోగ్య సమస్యలకు గురయ్యారు. ఆరోగ్యం కుదుటపడిన అనంతరం గత కొంతకాలంగా పాఠశాల రాత్రి కాపలాదారుగా తాత్కాలిక వేతనంపై పనిచేస్తున్నారు. శనివారం రాత్రి పాఠశాలలో విధులకు హాజరైన ఆయన ఆదివారం ఉదయం ఇంటికి రాకపోవటం, ఫోన్‌కు స్పందించకపోవటంతో కుటుంబసభ్యులు పాఠశాలకు వెళ్లి చూడగా, మరణించి ఉన్నట్లు గుర్తించారు. రాత్రి సమయంలో ఆకస్మికంగా గుండెపోటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తగా మరణించి ఉంటారని కుటుంబసభ్యులు తెలిపారు.

చెరువు తూములో పడి ఒకరి మృతి

విశాలాంధ్ర-ఏ కొండూరు : చెరువు తూములో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏ కొండూరు మండలం ఏ కొండూరు తండా గ్రామ పంచాయతీ లో ఆదివారం జరిగింది సేకరించిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన భూక్య గోపయ్య (45) వరి పంటకు నీళ్లు పెట్టే అందుకు చెరువు తూమును తీస్తున్న సందర్భంలో ప్రమాదవశాస్తూ కాలుజారి అందులో పడిపోవడంతో గోపయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలుస్తుంది మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. గోపయ్య మృతితో గ్రామంలో విషాద చయలు అలుముకున్నాయి

స్కామర్ల ఉచ్చులో చిక్కుకోవద్దు : ఎస్ఐ గణేష్

విశాలాంధ్ర-బంటుమిల్లి :- స్కామర్లు నిరుద్యోగులను టార్గెట్ చేసుకుని విదేశాలలో ,ఇతర రాష్ట్రాలలో జాబ్ ఆఫర్లు చూపించి సోషల్ మీడియాలో నకిలీ ఉద్యోగాలను పోస్ట్ చేసి డబ్బు లేదా వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తున్నారని ,ఎవరు నమ్మి మోసపోవద్దని బంటుమిల్లి స్టేషన్ ఎస్ ఐ గణేష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా ఎస్ ఐ గణేష్ కుమార్ వివరిస్తూ స్కామర్లు నిరుద్యోగులను టార్గెట్ చేసుకుని ఆన్ లైన్ జాబ్ స్కామ్ పేరుతో మోసపూరితమైన ప్రకటనలను చేస్తున్నారన్నారు .ప్రామాణికమైన ప్రవేటు మరియు ప్రభుత్వ ఉద్యోగ జాబితాల కోసం వార్తా పత్రికలు, ఉద్యోగ పోర్టల్ లు లేదా ప్రభుత్వ పోర్టల్ లను పరిశీలించాలన్నారు. అంతర్జాతీయ ఉద్యోగాల ఆఫర్ కోసం కంపెనీ ఆధారాలను పరిశీలించి మీకు సరైనదేనా అని నిర్ధారించుకుని వర్కు వీసా ఉందో లేదో తెలుసుకోవాలన్నారు .కంపెనీ చట్టబద్ధతను ధృవీకరించకుండా ఎటువంటి కన్సల్టింగ్ ఫీజులు చెల్లించవద్దన్నారు .సెర్చ్ రిజల్ట్స్ ద్వారా కనుగొన్నాలేదా ఇమెయిల్స్ ను గుడ్డిగానమ్మి వివరాలు ఇవ్వవద్దన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలు ,లేదా గ్రూపులలో ప్రకటనలు నమ్మవద్దని వివరించారు .ఎవరైనా సైబర్ క్రైమ్ బాధితులైతే వెంటనే 1930 కి సంచారాన్ని తెలియపరచి తక్షణ సహకారాన్ని పొందాలని ఎస్ ఐ గణేష్ కుమార్ క్షున్నంగా వివరించారు.

ఏపీబీఎస్‌యుపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం (ఏపీబీఎస్‌యుపీ) రాష్ట్ర అధ్యక్షుడుగా బి మహేశ్వరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బాబు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు మధుసూదన్ సహకారంతో నగరంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో ఆదివారం రాష్ట్రస్థాయి ఎన్నికలు జరిగాయి. ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరించిన మద్దిలేటి ప్రక్రియను మొదలుపెట్టారు. రాష్ట్ర కార్యవర్గాన్ని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కౌన్సిలర్ల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఫోరం నూతన ప్రధాన కార్యదర్శి మిద్దె శ్రీనివాస్ రావు, గౌరవాధ్యక్షులుగా మస్తానయ్య , కార్యదర్శి ఈవై దాస్ , ట్రెజరర్ పి రాజారావు,మహిళా కార్యదర్శి పి సాయి రామలక్ష్మి, అసోసియేట్ ప్రెసిడెంట్ కోట అయ్యప్ప లతోపాటు వైస్ ప్రెసిడెంట్లు సెక్రటరీలను వివిధ జిల్లాల నుండి ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన అరుణ, ఎం శ్రీనివాసరావు, శైలజ , శివ నాగేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోరం వ్యవస్థాపక సెక్రటరీ రాము, సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాటర్ నుంచి "22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్షిప్ ప్లాన్స్" లాంచ్

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ముందంజలో ఉన్న మ్యాటర్ ఈ దీపావళికి కొత్తగా "22వ శతాబ్దపు స్మార్ట్ ఓనర్షిప్ ప్లాన్స్"ను ప్రకటించింది. ఇవి ఎలక్ట్రిక్ బైక్‌ను కొనడం మరింత సులభం, స్మార్ట్, మరియు అందుబాటులో ఉంచేలా రూపొందించబడ్డాయని మ్యాటర్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహన్ లాల్భాయ్ తెలిపారు. భారతదేశంలో లైఫ్‌టైమ్ బ్యాటరీ వారంటీ కలిగిన మొదటి బైక్ ఏరా ఇప్పటికే మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పుడు మ్యాటర్, వాహనం ధర, బ్యాటరీ వినియోగ ఖర్చును వేరు చేసి, మీకు సరిపోయేలా కొత్త చెల్లింపు విధానాలను అందిస్తోంది. దీంతో, ఈవీ వాహనాలు భవిష్యత్తు వాహనాలే కాదు ు తెలివైన, చవకైన ఎంపికలు కూడా! పర్యావరణానికి, ఖర్చులకు ఇది మంచిది. ఏరా 5000ప్లస్ బైక్‌ను కేవలం రూ.1.29 లక్షలకు సొంతం చేసుకోవచ్చు. బ్యాటరీ వినియోగానికి కేవలం రూ.1.16 ప్రతి కిలోమీటరుకు మాత్రమే చెల్లించాలి. దీని వల్ల ముందుగా పెట్టాల్సిన మొత్తం తక్కువగా ఉంటుంది, అలాగే నెలవారీ ఖర్చు పెట్రోల్ బైక్ కంటే తక్కువగా ఉంటుంది. కార్డ్ లేదా యూపిఐ ద్వారా సులభంగా బైక్ కొనవచ్చు. ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్‌లు, నో కాస్ట్ ఈయంఐలు కూడా లభ్యం. మిగతా మొత్తాన్ని చిన్న చిన్న వాయిదాలలో చెల్లించవచ్చు.

మెక్‌డోవెల్స్ సోడా ఆధ్వర్యంలో ఫస్ట్స్ ఇన్ ఫ్రెండ్‌షిప్ వేడుక

విశాలాంధ్ర-విజయవాడ: హౌస్ ఆఫ్ మెక్‌డోవెల్స్ సోడా, పబ్లిసిస్ గ్రూప్ ఇండియా టీమ్ స్పిరిట్‌తో భాగస్వామ్యంతో, యారీని వేడుక చేసుకునే తన ప్రధాన తాత్విక్ పోడిగింపు అయిన యారోన్ వాలి బాత్ 2.0ను ఆవిష్కరించింది. ఈ సందర్భంగా డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్, పోర్ట్‌ఫోలియో హెడ్ మార్కెటింగ్ వరుణ్ కూరిచ్ మాట్లాడుతూ 'కరో కుచ్ పెహ్లీ బార్ జబ్ సాత్ హోన్ యార్' అనే టైటిల్‌తో ఈ ప్రచారం స్నేహితులు కలిసి అనుభవించిన మరపురాని తొలి సంఘటనలను వేడుక చేసుకుంటుందన్నారు. జ్ఞాపకాలుగా మారే క్షణాలు, ఏళ్ల తరబడి తిరిగి చెప్పబడే కథలు, యారీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లే అనుభవాలు. ఇది మెక్ డోవెల్స్ సోడా ను ఉత్సాహభరితంగా, ఆకాంక్షాత్మకంగా ఉంచుతుంది, స్నేహితులను, మధుర క్షణాలను ఒక చోట చేర్చే ఫిజ్‌గా దాని స్థానాన్ని సుస్థిరం చేస్తుంది. ఇంతకు ముందెన్నడూ ప్రయత్నించని భయానకమైన అనుభవాన్ని పొందడానికి సంకోచించే స్నేహితుడిని కార్తీక్ ప్రేరేపించడాన్ని ఈ చిత్రం చూపిస్తుంది – స్నేహం ప్రేరేపించే ధైర్యానికి ఇది ఒక రూపకం. తరువాతిది అంతా కూడా సరదాగా, శక్తితో కూడిన మాంటేజ్. దీనిలో కార్తీక్ చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన మొదటి కొన్నింటిని – చంద్రునిపై దిగడం నుండి సోషల్ మీడియాను కనిపెట్టడం వరకు – స్నేహం శక్తి ద్వారా సాధ్య మయ్యేలా తిరిగి ఊహించుకుంటాడు.

లారీ ఢీకొని ముఠా కార్మికుడు మృతి

విశాలాంధ్ర -గన్నవరం : గన్నవరం జాతీయ రహదారిపై కొత్తపేట చైతన్య కటింగ్ వద్ద రోడ్డు ప్రమాదం. చోటుచేసుకుంది. రోడ్డు దాటుతున్న సైకిస్టును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గన్నవరంలో ముఠా పనిచేసే వ్యక్తిగా గుర్తించారు. లారీ వెనుక చక్రాలు మీద నుండి వెళ్లడంతో తల భాగం నుజ్జు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో పారిపోయాడు.

వర్తమాన సమస్యలకు ప్రతిబింబంగా కవిత్వం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఎంతో విలువైన సమాచారాన్ని మనకు అందించగల కళలు, సాహిత్యంపై నేటియువతరం ఆశక్తి చూపకపోవడం ప్రమాద సంకేతం అని సుప్రసిద్ధ కవి, నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం అన్నారు. ఆదివారం ఉదయం లివ్స్ రేలి సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ హాల్‌లో ప్రముఖ కవి కారంచేటి విజయ కుమార్(తెనాలి) రచించిన లికలువల కొలనులి కవితా సంపుటి ఆవిష్కరణ జరిగింది. పుస్తక ఆవిష్కరణ చేసిన శ్రీరామకవచం ప్రసంగం కొనసాగిస్తూ స్థితప్రజ్ఞతా వాచకం కలువల కొలను కవితా సంపుటి అంటూ మంచి సాహిత్య అధ్యయనం మనిషిని ఉన్నతునిగా తీర్చిదిద్దుతుందన్నారు.

వేలం ప్రకటన

In the Court of the V Addl. Civil Judge (Junior Division) at, Vijayawada

E.P.335 / 2023
In O.S.1251 / 2019

Between :-
Kondepati Sudhakar - DHR
Vs
Gangula Venkateswarlu - JDR

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 27-10-2025 తేది ఉదయం గం॥ 10.30ని॥లకు నుండి పై కోర్టు వారి ఎదురు బహిరంగ వేలము వేయబడును. కావలసిన వారు వాయిదా రోజుపైకోర్టు వారిఎదుట హాజరై వేలం షరతుల ప్రకారంవేలం పాటలో పాల్గొని పాడు కొనవచ్చును.

వేలం తేది : 27-10-2025

షెడ్యూలు:- Residential site measuring in an extent of 72, sq yards with on R.C.C. Roofed building consisting of Ground, First and Second floors 585 Sq. feet of each floor, situated in Municipal Ward No.35A, Revenue ward No.10, Block No.11, NTS 368/3, 369/1, bearing plot No.166, LP No.11/85 old Asst No. 277130/1303, Present Ass No.237054, bearing Door No. 41-28/1-21, Ranigari Thota, Krishnalanka, Vijayawada . Municipal Corporation area, within the limits of Sub-Registrar, Patamata being bounded by:- East : Municipal Corporation Road, South: Property belongs to Chaganti Venkateswarlu, West: Property belongs to Akkamti Koti Reddy, North: Property belongs to Kunduru Venkata Narayana Reddy. Note: ది 01-05-1995 నుండి 31-07-2023 వరకు ఇ.సి దాఖలా జెడిఆర్ ది. 03-12-2019 న గోపిరెడ్డి వర లక్ష్మీ గార్కి దస్తావేజు నెం: 10650/2019గా వ్రాసి ది.04-12-2019నపటమట సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో విక్రయ దస్తావేజు వ్రాసి రిజిస్టరు చేసి నట్లు కనుగొనబడినది. కానీ సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి ది.07-08-2019న శ్రీకోర్టు వారు డి.హెచ్.ఆర్ తరుపున ఫైల్ జప్తు కాబడినది. కావున సదరు సేల్‌కు లోబడిన వసరం లేదు.

డి.హెచ్.ఆర్ విలువ: 50,00,000/-
అమీనా విలువ 70,00,000/-
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు: జీరం సుబ్బారావు
డి.హెచ్.ఆర్ తరుపున అడ్వకేటు
విజయవాడ-3 ఫోన్: 9000536666
విజయవాడ,
తేది:11-10-2025

వాగ్దానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకొక్కటిగా అమలుచేస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తోందని ఆర్టీసీ ఛైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలో టీడీపీ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్టీసీ ఛైర్మన్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు తెలపాలని అన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి నెలవారీ ఖర్చుల్లో డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కుయుక్తులు, అరాచకాలతో అధికారంలోకి రావాలనుకునే వ్యక్తి వైసీపీ అధినేత అని విమర్శించారు. దుష్టపరిపాలనకు చరమగీతం పాడుతూ ప్రజలు ప్రతిపక్ష హోదా సైతం ఇవ్వకున్నా, కూటమి

ప్రభుత్వంపై విషంచిమ్ముతూ, బురదచల్లేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారనీ, వైసీపీ చర్యలపట్ల అప్రమత్తంగా ఉంటూ వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో కార్పోరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు రాజులపాటి అంకమ్మ, మాలెంపాటి శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప కుమార్, సొసైటీ ఛైర్మన్లు పెద్దిబోయిన హరనాథ్, గుత్తికొం డ వంశీకృష్ణ, టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, కైతేపల్లి శ్రీనివాసరావు, మాతంగి వేణు, తొట్టెంపూడి చినరంగారావు, పరుచూరి సురేష్, దేవబక్తుని గోపాలకృష్ణ, రాజులపాటి జగదీష్, ముమ్మనేని నాని, మోర్ల శివ, కొర్రపాటి బుజ్జిమ్మలతోపాటు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. పురిటిగడ్డ, నడకుదురు, యార్లగడ్డ గ్రామాల టీడీపీ నేతలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత పురిటిగడ్డ సెం టరులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాలను కొనకళ్ల, కనపర్తిలు ఎగురవేశారు. డప్పు కళాకారుల స్వాగతంతో ర్యాలీగా సభావేదిక వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా కొనకళ్ల, కనపర్తిలను గజమాలతో సన్మానించారు. కార్పోరేషన్ల డైరెక్టర్లుగా నియమితులైన కృష్ణకుమారి, నాగమణి, స్వప్నలను సత్కరించారు.

ఎమ్మెల్యేకి సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామంలో శ్రీ కృష్ణ ఆశ్రమంలో మమ్ముక్షునమహా పీఠాధిపతి ముత్తేవి గౌరకృష్ణ గురూజీ నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే వర్లకుమార్ రాజాను కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పెదముత్తేవిలో ఓ కార్యానికి హాజరైన ఎమ్మెల్యే కుమార్ రాజా ఆశ్రమానికి తరలి వెళ్లారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

బసవయ్యకు ఎమ్మెల్యే కుమార్ రాజా పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : వానపాముల గ్రామ పార్టీ అధ్యక్షుడు మెండం బసవయ్య ఇటీవల బైక్ ప్రమాదానికి గురైన అయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా బసవయ్య గృహానికి ఆదివారం వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యేతో సాగునీటి సంఘం అధ్యక్షుడు కాగిత లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలిశెట్టి నాగ సురేష్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఎస్సీ సాధికార సంఘం అధ్యక్షుడు దగాని లెనిన్ బాబు, నాయకులు జుజ్జువరపు భాను ప్రసాద్ (బాజీ), రాచూరి ప్రభుదాస్ (బుడ్డాలు), మోచర్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

గంగానమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలోని మల్లికార్జునపురంలో "పంది"వారి కుటుంబ సభ్యుల దేవర గంగానమ్మ ఆలయానికి ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. కృష్ణాజిల్లాలోని పంది ఇంటిపేరు గల కుటుంబ సభ్యులు అందించిన 30 లక్షల రూపాయలసహాయ సహకారాలతో నిర్మిస్తున్న దేవాలయానికి మంత్రిపాలెం సర్పంచ్ పంది కృష్ణ, భట్ల పెనుమరుసర్పంచ్ భర్త మట్టా సతీష్ తో పాటు గ్రామస్తులు యాదవ నాయకులు పాల్గొన్నారు.

హ్యూమన్‌రైట్స్, సోషల్ జస్టిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉదయ్‌కుమార్

విశాలాంధ్ర-చల్లపల్లి : నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ కమీషన్ ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్గా చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త రావెళ్ల ఉదయకుమార్ నియమితులయ్యారు. నేషనల్ ప్రెసిడెంట్ డా.మహత్‌బ్రాయ్ ఆదేశాలతో ఆన్‌ఇండియా ఇన్చార్జి సర్వేందర్, ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ చిట్టిబాబు, తెలంగాణ ఛైర్మన్ (ఎడ్యుకేషన్) ప్రొఫెసర్ డా. తోడేటి శ్రీకాంత్లు ఉదయ్కుమార్కు నియామక ఉత్తర్వులు అందచేశారు. ఆంధ్రప్రదేశ్లో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషిచేస్తానని ఉదయ్కుమార్ తెలిపారు.

హ్యాపీ హోం గర్ల్స్ హాస్టల్‌కు ఫర్నిచర్ వితరణ

విశాలాంధ్ర, మచిలీపట్నం : మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఎన్టీఆర్ జిల్లా మైలవరం వాస్తవ్యులు, బెల్ రిటైర్డ్ ఉద్యోగి కీర్తిశేషులు మహమ్మద్ ఖాజా జ్ఞాపకార్థం, వారి భార్య ఖుర్షిద్ బేగం, కైసర్ సుల్తానా ఆర్థిక సహకారంతో, హ్యాపీ హెూం ఫర్ గర్ల్స్ హాస్టల్, నోబుల్ కాలనీ, మచిలీపట్నం వద్ద10, వేలు విలువైన ఫర్నిచర్ (8 కుర్చీలు, వుడెన్ బల్ల) వితరణ ఆదివారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, రమణ, బివి రావు, హాస్టల్ వార్డెన్ లతా కుమారి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఈనెల 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వర్తక సంఘం కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వికాస తరంగణి అధ్యక్షురాలు సముద్రాల. జ్యోతి, ఆరోగ్య వికాస్ వనమా. సత్యవాణి తెలియజేశారు. చిన్న అవుట పల్లి లోని పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల మరియు వికాస తరంగణి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికాస తరంగణి అధ్యక్షురాలు సముద్రాల. జ్యోతి, ఆరోగ్య వికాస్ వనమా. సత్యవాణి విజ్ఞప్తి చేశారు.

నూతన టీచర్లకు సహకారం

విశాలాంధ్ర-కూచిపూడి : డీఎస్సీ-2025 నలుగురు ఎస్.జి.టి. టీచర్లు, కొంతమంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు లీప్ యాప్ నుండి డౌన్ లోడ్ చేసి ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా సమాచారాన్ని ఉపాధ్యాయులకు అందించటంలో ఏ.పి.టి.ఎఫ్. మొవ్వ మండలశాఖ నాయకులునిమగ్నమైనారు. ఈనెల 13 నుంచి పాఠశాలలకు హాజరయ్యే నూతన ఉపాధ్యాయులందరికీ ఆయూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ.వి.రామారావు మండలశాఖ నాయకులు సిహెచ్.వి.సురేష్ బాబు, బి.మాణిక్యాలరావు యల్.శ్రీనివాసరావు, యమ్.డి.ఇంతియాజ్, బి.కిషోర్ బాబు, జె.కవిత తదితరులు సమాచారాన్ని సేకరించి అందరు ఉపాధ్యాయులకు అందించారు. అలాగేనూతనంగా ఉపాధ్యాయులుగా నియామకం పొంది, పాఠశాలల్లో విధులకు హాజరవ్వటానికి సిద్ధంగా ఉన్న ఉపాధ్యాయులకు ఏపిటిఎఫ్ తరపున శుభాకాంక్షలు తెలిపారు

సీఎంఆర్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర -పమిడిముక్కల: లంకపల్లికి చెందిన దోనేపూడి వెంకటేశ్వరరావుకి సీఎం సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ.1.85 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఘంటా సురేష్ పాల్గొన్నారు.

దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్): రాష్ట్రంలో దేవాంగ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి చేయాలని రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టి నాగశయనం విజ్ఞప్తి చేశారు. ఆదివారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషిచేసిన దేవాంగ సామాజిక వర్గానికి తమను ఎన్డీఏ కూటమి నాయకులను గుర్తించి దేవాంగ కార్పొరేషన్ ను వీలైనంత త్వరగా ప్రకటించాలన్నారు.చేనేతలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం ప్రకటించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తెలుపుతున్నామని అలాగే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేతలలో ప్రధాన వర్గం ఐన దేవాంగ సమాజానికి కార్పొరేషన్ ప్రకటించి న్యాయం చేయాలన్నారు టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి బీసీ వర్గాలు అండగా ఉన్నాయని తెలిపారు. మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నక్కిన విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజకవర్గం,జిల్లాస్థాయి కమిటీలలో దేవాంగ సామాజిక వర్గానికి సముచిత న్యాయం కల్పించాలని కోరారు.జాతీయ దేవాంగ ఫెడరేషన్ ఏపీ మీడియా ఇన్చార్జి గుత్తి త్యాగరాజు, రాష్ట్ర కోశాధికారి ఉప్పు కనకరాజు, ఉపాధ్యక్షులు మన్నెముద్దు శ్రీనివాసులు, వేమన దుర్గారావు, కార్యదర్శి కాలేపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో 2 కుటుంబాలకు ఆదివారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సీఎంఆర్ చెక్కులను అందజేశారు. పెదపూడిలో బాదర్ల రాజేశ్వరికి రూ.23,920 చెక్కును, మొవ్వలో వీర్ల నాగపూర్ణచంద్రరావుకు 47,016 రూపాయల చెక్కును, భట్ల పెనుమర్రులో అంగడాల వెంకటేశ్వరరావుకు రూ.30 వేల చెక్కును అందచేశారు. ఏఎంసీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, మండల టిడిపి ప్రధానకార్యదర్శి వీరంకి తులసీదాస్, పిఏసిఎస్ అధ్యక్షులు మండవ రత్నగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మర్స్‌కు ఎమ్మెల్యే తాతయ్య అభినందనలు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 10న గుంటూరు మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన 8వ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్‌కు చెందిన 19 మంది స్విమ్మర్స్ పతకాలు సాధించి జిల్లా గర్వకారణమయ్యారు. ఈ సందర్భంగా పతక విజేతలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), సతీమణి శ్రీదేవి (అమ్మాజీ) ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వివిధ విభాగాలలో పతకాలు సాధించిన కస్తాల ఏసు మణి,భోగిరెడ్డి వన నాగలక్ష్మి,జంపాని శారద, పొట్టాబత్తిన లక్ష్మి,యలదండి ఉమామహేశ్వరి, ఏనుగుల సీతారామమ్మ, యన్నకుల ఉషారాణి, సిద్దేపల్లి ఆదిలక్ష్మి,కూరపాటి సరిత దేవి, తుమ్మడపు నాగమణి, చిట్టిప్రోలు రాధా, గంజి మోహన్ బాబు, యన్నకుల రాంబాబు, డా. సామినేని దీపక్ కుమార్, కూచిపూడి శ్రీనివాస్, కొండ అశ్విని ప్రసాద్, కొజ గోపి, గుంటుపల్లి సాయి భరత్, దిడ్డి కృష్ణలతో పాటు కోచ్ లు పొట్టాబత్తిన పాందురంగారావు, పొట్టాబత్తిన లక్ష్మి, సందీప్ టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మందడపు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కలలి నరేష్, కో-కన్వీనర్ యలదండి శ్రీనివాస్, తుమ్మడపు నారాయణ, భోగిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : నియోజకవర్గంలోని వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన గోడితాల మమత కు రూ.67,378 లు, సంగేపు లక్ష్మణకు రూ.25,166 ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేలు అందజేత

విశాలాంధ్ర-ఎ కొండూరు : చీమలపాడు కోపరేటివ్ సహకార సంఘం సభ్యురాలు కోట భారతి అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో కంభంపాడు కేడిసిసి బ్యాంక్ చీమలపాడు పిఎసిఎస్ సహకారంతో కోట భారతి మట్టి ఖర్చుల నిమిత్తం ఆమె స్వగ్రామమైన కృష్ణారావు పాలెంలో ఆమె కుటుంబ సభ్యులకు బ్యాంకు సిబ్బంది, పాలకవర్గం ఆదివారం 10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో చీములపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్ టిడిపి ఏ కొండూరు మండల అధ్యక్షుడు భరోతు పిక్లా నాయక్ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, పిన్నమనేని శ్రీనివాసరావు, బి బీమా పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ముగిసిన సమ్యక్ వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సమ్యక్ వేడుకలు ఘనంగా ముగిశాయి. విద్యార్థుల కేరింతల మధ్య, డీజే ఆటపాటలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సమ్యక్‌లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో వర్సిటీ ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాన్ని సమ్యక్ 2025 అనే పేరుతో వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ఈ సాంకేతిక సదస్సుకు దేశవ్యాప్తంగా ఆయా కళాశాలలు, యూనివర్సిటీలకు చెందిన సుమారు 25 వేల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని సమ్యక్ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తెలిపారు. ఈ నెల 10 నుంచి 11 వరకు రెండు రోజుల పాటు సమ్యక్ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. సాంకేతిక సదస్సులలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి బహుతులను ప్రదానం చేశారు. చివరిరోజైన శనివారం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులతో పాటు విద్యార్థుల ప్రదర్శనలతో సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యఅతిథిగా ఏ:ఫాసిస్ ఇండియా క్యాంపస్ హెడ్ జాషువా డేవిడ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతాలు సాధించాలంటే సాధారణ సమస్యలకు పరిష్కారాలను సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. హెచ్‌సీఎల్ టెక్ అసోసియేట్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ ప్రసంగించారు. ప్రముఖ సినీ గాయని గీతామాధురి పలు గేయాలు ఆలపించి విద్యార్థులను అలరించారు. జామర్స్ బ్యాండ్‌తో పాటు, హోలీ ని డీజే నైట్ వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, సమ్యక్ చైర్మన్ డాక్టర్ కె.రాజశేఖర్ రావు, డాక్టర్ ఎ.శ్రీనాథ్, డాక్టర్ మాధవ్, కన్వీనర్లు డాక్టర్ వి.రాజేష్, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలి



విశాలాంధ్ర-దుగ్గిరాల: రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు సత్వరమే ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని వైఎస్సార్ సీపీ సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ సుభాని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం దుగ్గిరాలలో ఆయన మాట్లాడుతూ పేదల వైద్యానికి సంబంధించి ఆరోగ్యశ్రీ బకాయిలను పెండింగ్‌లో పెట్టడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు చెల్లించాల్సిన రూ.వేల కోట్ల బకాయిలను నిలిపివేయడంతో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశారని, దీంతో ప్రజలకు ఉచిత వైద్యం అందక ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పేరు చెబితే ముందుగా గుర్తుకు వచ్చేది పేదల పెన్నిధి, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఆయన అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఎన్నోపేద కుటుంబాలు కార్పొరేట్ వైద్యాన్ని పొందాయన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న నెట్ వర్క్ ఆసుపత్రుల ఎదుట ఆరోగ్యశ్రీ పై వైద్యం చేయలేమని బోర్డులు ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు.

జ్వరాలు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీగీత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జ్వరాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీనియర్ జనరల్ ఫిజీషియన్, రమేష్ హాస్పిటల్ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ శ్రీగీత పేర్కొన్నారు. వాతావరణ మార్పులు వల్ల వచ్చే సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ప్రస్తుతం ఇంటింటా జ్వరాలు ఉంటున్నాయని, ఇష్టారాజ్యంగా డాక్టర్ సలహా లేకుండా మందులు వాడి ముప్పు తెచ్చుకోవద్దని సూచించారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'జ్వరాలు, సీజనల్ వ్యాధులు'అనే అంశంపై ఆదివారం ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీగీత మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో జ్వరాలు విజృంభిస్తున్నాయని, హాస్పిటల్స్ నిండా జ్వర బాధితులే ఉన్నారు. అపరిశుభ్రత, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం, కొత్తనీరు చేరటం, నీటి కాలుష్యం తదితరాల వల్ల మలేరియా, ఫ్లూ జ్వరాలు, ఇతర విష జ్వరాలు ఎక్కువగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. మాస్కులు ధరించటం, ఫ్లూ జ్వరం లాంటి వాటికి వ్యాక్సినేషన్ వేయించుకోవటం, పరిసరాల పరిశుభ్రత, మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపులను సంప్రదించి సొంత వైద్యం చేసుకోరాదని హెచ్చరించారు. యాంటీబయటిక్స్ వాడటం మంచిది కాదని, రోగ నిరోధకశక్తి పెంచే ఆహారం తీసుకోవాలని సూచించారు. తక్కువ జ్వరం ఉంటే పారాసిటమల్ వాడవచ్చు, కాని జ్వరం తీవ్రంగా ఉంటే మాత్రం డాక్టర్‌ని సంప్రదించాల్సిందేనన్నారు. డాక్టర్ ఎంపికలో, డయాగ్నోస్టిక్ సెంటర్ ఎంపికలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధుమేహ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మధుమేహం వల్ల మూత్రపిండాలు, నరాలు, గుండె, రక్తనాళాలు, కళ్ళు దెబ్బ తింటాయన్నారు. దాహం ఎక్కువ అవుతున్నా, మూత్రం తరచుగా వస్తున్నా, బరువు కోల్పోతున్నా, తరచూ ఏదో ఒక ఇన్ఫెక్షన్ వస్తున్నా, మధుమేహ వ్యాధిగా గుర్తించి తగు వైద్యం పొందాలన్నారు. కండరాలు బెగదీసుకుపోవడం, తూలిపడటం, ప్రతి కదలిక నిదానంగా ఉండటం గుర్తిస్తే దానిని పార్కిన్‌సన్స్ వ్యాధిగా గుర్తించి తగు మందులు, ఫిజియోథెరపీలను ఉపయోగించాలన్నారు. వృద్ధాప్యంలో డెమెన్షియా ప్రధాన సమస్య అని, దానిలో అల్జీమర్స్ ప్రధానమైనదన్నారు. వృద్ధాప్యం రావటం వల్ల బ్రెయిన్ ఫంక్షన్ తగ్గిపోవడం వల్ల ఈ పరిణామం ఏర్పడుతుందని, దోమ కాటు వల్ల వచ్చే చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి జబ్బులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమ తెరలు తప్పకుండా వాడాలని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ...బ్యాలెన్స్ ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నారు. ఈ సభలో చంద్రశేఖర్, చలమారెడ్డి, రమేష్ హాస్పటల్ పిఆర్ఓ షేక్ సుభాని పాల్గొన్నారు.

జనరంజకంగా 'గయో పాఖ్యానము, సత్యహరిశ్చంద్ర'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ విజయవాడ వారి సహాయ సహకారములతో గుంటూరు రూరల్ తోకవారిపాలెం (మల్లవరం)గ్రామంలో పునీత జోసఫ్ నాట్య మండలిచే గయో పాఖ్యానము, సత్య హరిశ్చంద్ర, పౌరాణిక నాటక ప్రదర్శనములు జనరంజకంగా ప్రదర్శించారు. ఇందులో గుర్రపుశాల వెంకటేశ్వర్లు, ఉల్లంగుల బ్రహ్మయ్య, శ్రీనివాసరెడ్డి, గుర్రాల వెంకటేశ్వర్లు, బొలిమేర బాబురావు, తుళ్లూరు వెంకయ్య స్వామి, ఎన్.వెంకట స్వామి, బి.రత్నజ, పద్మ, తదితర కళాకారులు పాల్గొని, తమ గానామృతంతో ప్రేక్షకులను ఓలలాడించి ప్రజల మన్నన పొందారు.

హాస్టల్ పర్యవేక్షకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు ఆహారం తినిన తర్వాత అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడిన విద్యార్థులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అటల్ జనసభ నేత మైలా శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో స్పందించి, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, హాస్టల్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, హాస్టళ్ల ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో ఆదివారం ఎస్పీ జిందాల్ నియమించిన స్పెషల్ ప్రొటెక్షన్ టీం స్థానిక సీఐ నారాయణస్వామి సహకారంతో వెనిగండ్ల గ్రామంలో రహస్య ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను, 17 బైకులను, రూ.9 వేల నగదును, 18 కోడి కత్తులను, ఏడు సెల్ ఫోన్‌లను, 2 పందెపు కోళ్లను పట్టుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.

కొప్పుల విజయ మాధవి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-తెనాలి : అన్ని దానాల్లో కెల్లా అన్న దానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆహారం, నీరు, వాయువు ప్రతి జీవికి కావలసినవని ప్రతిఒక్కరూ అన్నదానం చేయాలని స్వచ్ఛంద సేవకురాలు, సోషల్ సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత, సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకురాలు కొప్పుల విజయ మాధవి అన్నారు. స్థానిక గాంధీ నగర్‌లోని నిరాశ్రయుల ఆశ్రమంలో పేరం శ్రీ అర్చన 12వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ మాధవి మాట్లాడుతూ తెనాలిలోని ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సత్యనారాయణను స్ఫూర్తిగా తీసుకొని అన్నదానం నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బొల్లిప ఐంత కృష్ణ, ఐజేయు సభ్యులు ఓతుకోలు మార్కండేయులు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సత్యనారాయణ, సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి.సుధాకర్, నాస్ప్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల సత్యవతి నాయుడు, కన్నెగంటి సుజాత, కన్నెగంటి మౌనిక, నిరాశ్రయుల ఆశ్రమ మేనేజర్ సిహెచ్ ఆనంద లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేల రాలుతున్న పూత పిందె

విశాలాంధ్ర-తాడికొండ : అధిక వర్షాలతో పత్తి పంట ఉరకెత్తి పూత, పిందె రాలిపోతున్నాయి. ఏటా మాదిరిగానే ఏడాది కూడా రైతులు అధిక మొత్తంలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది 14,830 ఎకరాలలో రైతులు పత్తి సాగు చేస్తున్నారు. గడచిన 20 రోజులుగా మండలంలో తీవ్ర వర్షం పడింది. అధిక వర్షాలతో పత్తి పంట దెబ్బతింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 15 నుంచి 20 క్వింటాల వరకు దిగుబడి వస్తుంది. వర్షాల వల్ల పూత, పిందె నేలరాలడంతో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

శీతలంబ అమ్మవారి ప్రతిష్ఠ వేడుకలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండల పరిధిలోని కొత్తమల్లాయపాలెం గ్రామంలో శీతలంబ అమ్మవారి ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామంలోని మహిళలు భక్తులు అమ్మవారికి చీరలు శారీలు పూలు పండ్లు ఫలహాలతో హోమాలు నిర్వహించి వేద పండితులు మంత్రోచ్చారణలతో పునఃప్రతిష్ట చేశారు. అనంతరం సుమారు 5000 మందికిపైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

29న జడ్పీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతిబసు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్వసభ్య సమావేశం 29వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ కె.హెని క్రిస్టినా అధ్యక్షతన నిర్వహిస్తారని చెప్పారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జొన్నాదుల బాలకృష్ణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో ఆ పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ బాలకృష్ణ కట్ చేశారు. పలువురు టీడీపీ నాయకులు బాలకృష్ణను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. పద్మశాలియ సాధికారక సభ్యులుగా బాల కృష్ణ పద్మశాలియ సామాజిక వర్గంలో పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, మాజీ కౌన్సిలర్ వంగర పెద్ద లక్ష్మయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బొగి వినోద్, టీడీపీ నాయకులు గోసాల రాఘవ, రుద్రు మురళి కృష్ణ, తన్నీరు కృష్ణబాబు, కలవకొల్లు వీర రాఘవులు, బాపనపల్లి ప్రసాద్, జొన్నాదుల వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల ఆధ్వర్యంలో..

షరాఫ్ బజార్‌లో స్వర్ణకారుల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్‌ను ఆయన కట్ చేశారు. పలువురు స్వర్ణకారులు బాలకృష్ణను శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సోదరులు గొట్టిముక్కల నాగరాజు, వాకా సాయి, కాగితపు దిలీప్, పింజర్ల రాజు, బిట్రా నాని, ఆకురాతి లక్ష్మణ, దామర్లమోహన్, కొతరపు రమేష్, వాసు, నవీన్, రాంబాబు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: పాఠశాలల్లో పేద విద్యార్థులకు మెరుగైన వసతుల కోసం కృషి చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు అభినందనీయులని లయోలా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ అవినాష్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక లయోలా హైస్కూల్ ఖోఖో మరియు వాలీ బాల్ టీమ్స్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో గుమ్మా శ్రీకాంత్ రెడ్డి, షేక్ మస్తాన్ సహకారంతో క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యేరువ వేంకటనారాయణ, ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ బాజీ, కోశాధికారి పొత్తూరి నవీన్ సుధాకర్, రోటరీ జోనల్ చైర్మన్ (ఎన్విరాన్మెంట్) ఆలా శ్రీనివాసరావు, క్లబ్ మాజీ అధ్యక్షులు గుమ్మా శ్రీకాంత రెడ్డి, లయోలా హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు బందారు కొండలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలయంలో బహిరంగ వేలం పాట

విశాలాంధ్ర-దాచేపల్లి: దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భట్రుపాలెంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో పలు అంశాలకు సంబంధించి ఈ నెల 13న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. అందులో కొబ్బరి కాయలు, లడ్డూ ప్రసాదం అమ్ముకోవడం, తలనీలాలతో కొబ్బరి చిప్పల సేకరణకు సంబంధించి ఈ వేలం పాటలను ప్రభుత్వ పరంగా అధికారులు పెడుతున్నారు. 2025 నవంబర్ 2 నుంచి 2026 నవంబర్ 1 వరకు ఏడాది కాలం పాటు అమల్లో ఉంటుంది. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

నేడు మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దుర్గి : ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 13వ తేదిన నర్సరావుపేట కలెక్టరేట్ వద్ద నిర్వహించబోయే మహా ధర్నా కార్యక్రమానికి పల్నాడు ప్రాంతం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ మాదిగ ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీద, ప్రజాస్వామ్యం మీద, దళితుల మీద జరిగిన దాడిగానే భావిస్తూ నల్లజెండాలతో నిరసన కార్య క్రమం చేపట్టటానికి నిర్ణయం చేశారు. అందువలన ఈ కార్యక్రమంను జయప్రదం చేయటానికి ఉదయం 10.30 గంటలకు నర్సరావుపేట చేరుకోవాలని కోరారు.

ఆహారం వృధా కాకూడదు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మిగిలిన ఆహారం వృధా కాకూడదు అదే జనచైతన్య సమితి లక్ష్యమని, వేడుక ఏదైనా ఆహారం మిగిలితే తమకు సమాచారం ఇస్తే మిగిలిన ఆహారాన్ని వృధా కాకుండా చూస్తామని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పెదకూరపాడు మండలంలోని హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన మంచాల శ్రీకాంత్, మానస సూర్య కళ వివాహ వేడుకలో ఆదివారం మిగిలిన భోజనం గురించి సత్తెనపల్లి ఎల్ఐసీ ఏజెంట్ల యూనియన్ అధ్యక్షులు మంచాల రమేష్ జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబుకు సమాచారం ఇవ్వడంతో సంస్థ ప్రతినిధులు షేక్ లియాకత్ అలీ, సయ్యద్ ఖాదర్ భాషలు వెళ్ళి మిగిలిన ఆహారాన్ని మండలంలోని 75 తాళ్లూరు గ్రామ శాంతి కాలనీ వాసులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాదర్ బాషా తదితరులు ఉన్నారు.

'వికసిత్ భారత్ బిల్డాన్-2025'లో తాళ్ళూరు విద్యార్థులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : నీతి ఆయోగ్, అటల్ ఇన్నోవేషన్ మిషన్ సహకారంతో కేంద్ర విద్యాశాఖ 'వికసిత్ భారత్ బిల్డాన్-2025' పేరుతో ఆన్లైన్లో అతి పెద్ద కార్యక్రమాన్ని ఈ నెల 13న నిర్వహిస్తుంది. ఈ మెగా స్కూల్ ఇన్నోవేషన్ ఈవెంట్లో స్వదేశీ, ఆత్మనిర్భర్ భారత్, వోకల్ ఫర్ లోకల్, సమృద్ధి భారత్ థీమ్స్తో ఈ కార్యక్రమం జరుగుతుంది. విద్యార్థులు మూడు నుంచి ఐదు మంది ఒక బృందంగా ఏర్పడి ఈ థీమ్స్కు సంబంధించిన ఆవిష్కరణలు, సమస్యల పరిష్కారానికి ప్రయోగాలను రూపొందించి సమర్పిస్తారు.

దీనిలో పెదకూరపాడు మండలం 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని థీమ్స్తోపాటు వోకల్ ఫర్ లోకల్ విభాగంలో ప్రత్యేకంగా అమరావతి విశిష్టతను, అత్తలూరు ఆర్గానిక్స్ గురించి తమ ప్రాజెక్టును సమర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏటీఎల్ ఇన్చార్జ్ జి.అరుణ, ఇతర భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ప్రేమ, కరుణ, జ్ఞానం, విలువలే

జీవన విధానం కావాలి

బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సమ్మిట్లో జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: బాహ్య ప్రపంచంలో ఎంత పురోగతి సాధించినా ప్రతిఒక్కరి అంత: శాంతితోనే అసలైన శాంతి సాధ్యమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రేమ, కరుణ, జ్ఞానం, విలువలే జీవన విధానం కావాలని తద్వారానే వసుదైక కుటుంబకం లక్ష్యాన్ని చేరుకోగలమని ఆకాంక్షించారు. రాజస్థాన్ మౌంట్ అబూలోని బ్రహ్మకుమారీస్ సంస్థ ముఖ్య కేంద్ర కార్యాలయంలో ప్రపంచ ఐక్యత, విశ్వాసం అంశాలపై జరుగుతున్న 'యూనిటీ అండ్ ట్రస్ట్' గ్లోబల్ సమ్మిట్లో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మనలో శాంతి ఉంటేనే కుటుంబానికి, సమాజానికి, ప్రపంచానికి అదే శాంతి పంచగలుగుతాం అన్నారు.

సాంకేతికత అద్భుత పురోగతి సాధించిన ఈ యుగంలో మనిషి విజ్ఞానపరంగా ఎంతో ఎదిగినా.. చాలామంది మనశ్శాంతిని కోల్పోతున్న విషయాన్ని గుర్తు చేశారు. మరీ ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలు, టీవీ మాధ్యమాలు, సోషల్ మీడియా ప్రశాంతతను చెదరగొడుతున్నాయన్న జీవీ అలాంటి సమయంలో అంత:శాంతి సాధించడం అత్యవసరమని పేర్కొన్నారు. బ్రహ్మ కుమారీస్ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న రాజయోగ ధ్యానం ఆ శాంతిని పొందేందుకు అత్యుత్తమ మార్గమని తెలిపారు. 1990ల్లో శివబాబా ఆశీస్సులు లభించాయని, 15 ఏళ్ల క్రితం మౌంట్ అబూకి వచ్చి బ్రహ్మకుమారీస్ జ్ఞానాన్ని తెలుసుకున్న ప్పటి నుంచి జీవితంలో గొప్ప మార్పు వచ్చిందని, సవాళ్లను చిరునవ్వుతో ఎదుర్కొనే ధైర్యం లభించిందని చెప్పారు. మురళీ ద్వారా శివబాబా ఎప్పటికప్పుడు అందిస్తున్న సందేశం తన జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్న ఆయన బ్రహ్మకుమారీ ఈశ్వరీ విశ్వవిద్యాలయం ప్రేమ, కరుణ, శాంతి, విలువలను ప్రపంచమంతా వ్యాప్తి చేస్తోందన్నారు. మన మనస్సుల్ని ఆ విలువలతో నింపుకుంటేనే సమాజం మారుతుంది. ప్రతి ఒక్కరూ ప్రేమ, జ్ఞానం, విలువలతో నిండిన ప్రశాంత జీవనానికి ఉదాహరణగా నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి గ్లోబల్ సమ్మిట్లో పాల్గొన్న ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ దేశాల ప్రతినిధులు, బ్రహ్మకుమారీస్ సీనియర్ సభ్యులు, మృత్యుంజయ్ భాయ్ బృందం, ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఇగ్రో పాఠశాలలో లైఫ్ స్కిల్స్ అంశంపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-నరసరావుపేట : స్థానిక ఇగ్రో అంతర్జాతీయ పాఠశాలలో ఉపాధ్యాయులకు సీబీఎస్ఈచే లైఫ్ స్కిల్స్ అనే అంశంపై ఒకరోజు వృత్యంతర శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతుల వలన ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు మరింతగా మెరుగుపడతాయన్నారు.

పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు అమెరికా దేశం నుంచి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు తమ పాఠశాలలో నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. రిసోర్స్పర్సన్గా విచ్చేసిన ఒంగోలు క్విస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులలో శారీరక, మానసిక పట్టుత్వం పెరుగుతుందని, మేధోపరమైన విచక్షణ శక్తి పెరిగి, విద్యార్థులలో జీవితం పట్ల సరైన అవగాహన, సమాజం పట్ల బాధ్యతతో ఉంటూ, విలువలతో కూడిన జీవితాన్ని అలవరుచుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

గుంటూరు వెంకటేశ్వర బాలకుటీర్ ప్రిన్సిపాల్ డి.సుధా మాధవి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లలు, పాఠశాల సిబ్బంది మధ్య సంబంధాలు దృఢమై, జీవిత పాఠాలను నేర్చుకొని, ఈ లైఫ్ స్కిల్స్ సెక్షన్లో ఒక ప్రధాన పునాదిని వేస్తుందనీ, ప్రస్తుత సమాజ పరిస్థితులలో ఈ డిజిటల్ ఏజ్లో, ఈ విధమైన విజ్ఞానము చాలా అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దివి శేష సాయి, వైస్ ప్రిన్సిపాల్ ఎండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది విశ్వనాథ్, సాయిబాబా, సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-దుర్గి : దుర్గి మండలం, అడిగొప్పుల శివారులోని శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మ వారి సన్నిధికి ఆదివారం పలు ప్రాంతాల నుంచి భక్తులు, మాలాంకృతులు వేలాదిగా తరలివచ్చారు. అమ్మ సన్నిధిలో అభిషేకాలు, కుంకుమార్చన, చండీయాగం, ప్రత్యేక పూజలు సమర్పయామి చేసి ఆమె కృపకు పాత్రులయ్యారు. కోరిన కోర్కెలు తీర్చినందున కానుకలు సమర్పించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం జరిగిన శ్రీలక్ష్మి పల్లకి సేవలో భక్త జనాంగం, మాలాంకృతులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమాలను దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆది శేష నాయుడు, ఆలయ శాశ్వత ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలోని అలవాల గ్రామంలో వెన్నా బాలకోటి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంత మైంది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం మాక్స్ కేర్ సాయి తిరుమలసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ వెన్నా రవీంద్రారెడ్డి ఏర్పాటు చేశారు. సుమారుగా 220 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వై.శివప్రదీప్, డాక్టర్ వై.శ్రీ హర్ష, డాక్టర్ శంకర్ మోటమర్రి పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామంలో అకాల వర్షాలకు దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు విష జ్వరాల పాలవుతున్నారని, ఈ ఘటనని దృష్టిలో ఉంచుకొని వెన్నా బాలకోటిరెడ్డి యూత్ ఆధ్వర్యంలో వెన్నా రవీంద్రారెడ్డి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు.

తొలుత గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ టీడీపీ మండల అధ్యక్షులు దివంగత నేత వెన్నా బాలకోటి రెడ్డి ఇంటికి వెళ్లి వారి సతీమణి నాగేంద్రమ్మను పరామర్శించారు. జీఎస్టీ వలన ప్రజలకు జరిగే మేలు గురించి వ్యాపారస్తులు, గ్రామస్తులకు వివరించారు. ప్రజలకు జీఎస్టీ పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో పల్లెల నాగిరెడ్డి, పులుకూరి జగ్గయ్య, గాడిపర్తి సురేష్, ఇంటూరి సురేష్, మొండితోక రామారావు, వడ్లమూడి కిషోర్, రంగిశెట్టి రామకృష్ణ, కె.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ యోగి వేమా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో కార్తిక మాసంలో కార్తిక వన సమారాధన మరియు ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్కాలర్షిప్ కార్యక్రమం వెల్లటూరు రోడ్డులోని రెడ్డి సంఘం బిల్డింగ్ లో నవంబర్ 9న జరుగుతుందన్నారు. అదేరోజు సాంస్కృతిక కార్యక్రమాలూ జరుగుతాయని, ఇందులో భాగంగా కోలాటం, మహిళలకు లక్కీటిప్ జరుగుతాయని, అలాగే అర్హత ఉన్న విద్యార్థులకు స్కాలర్షిప్ అందుకొనే అవకాశం ఈ నెల 31 తారీఖు లోపు అప్లై చేసుకోవాలని కోరారు. స్కాలర్షిప్ కోసం గుడ్ షెఫర్డ్ స్కూల్, గీతమ్స్ స్కూల్ నందు అప్లై చేసుకోవాలని అన్నారు. అలాగే ఈ వనభోజనాలకు నాలుగు వేలమంది వస్తారన్నారు. వీరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్టాండు నుండి రెడ్డి సంఘం బిల్డింగ్ వరకు బస్ సౌకర్యం ఉందన్నారు. అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే డెంటల్ మెడికల్ క్యాంప్, రక్తదానం కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో ప్రెసిడెంట్ ఆరే శివారెడ్డి, పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, యారం రామిరెడ్డి, వినుకొండ ఎంపీపీ వెంకటరామిరెడ్డి, నూజెండ్ల ఎంపీపీ జయరామి రెడ్డి, మూలే బాల చెన్నా రెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, జక్కిరెడ్డి సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, సుందర్ రెడ్డి, తుమ్మా రామకృష్ణా రెడ్డి, లేళ్ల అంజిరెడ్డి, పప్పిరెడ్డి, రాజా రెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జయకృష్ణ రెడ్డి, బిక్కం వెంకట నారాయణ రెడ్డి, లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, వెంకట రమణా రెడ్డి, ప్రకాష్ రెడ్డి, దశరథ రామ్ రెడ్డి, రెడ్డి సంఘం పెద్దలు పాల్గొన్నారు.

టిడ్కో గృహవాసులకు మౌలిక వసతులు కల్పించాం

తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: టిడ్కో గృహ సముదాయాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్య కలాపాలు జరగడానికి వీల్లేదని, నివాసం ఉండేవారికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించామని, ఇళ్లు పొందిన వారు గృహాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. 5,520 ఇళ్లల్లో నివాసముండే వారికి త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల.. సచివాలయ భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్ కూడా అందుబాటులోకి రానున్నట్టు ఆయన చెప్పారు. సీఎస్సార్ నిధుల కింద ఓ.ఎన్.జీ.సీ సంస్థ సహకారంతో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఆసిస్ట్ ఎన్టీఆర్ నగర్లో (టిడ్కో గృహాల వద్ద) ఏర్పాటు చేసిన ఉచిత తాగునీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడారు. టిడ్కో గృహాల్లో ఉండేవారు క్రమశిక్షణతో ఉండాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, తమ చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. గృహాలు పొంది నివాసం ఉండనప్పుడు వారికి కేటాయించిన ఇళ్లను, అర్హులైన ఇతరులకు కేటాయిస్తామని, ఈ సమస్యపై ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడి, మంత్రి నారాయణతో కూడా చర్చించానని ప్రత్తిపాటి చెప్పారు. టిడ్కో గృహ సముదాయం నుంచి యూటీ వరకు త్వరలో ఆర్ & బీ రోడ్డు కూడా వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తెలుగుయువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్లు జె.కృష్ణ హరీష్, ఎం. విష్ణుప్రియ, స్థానిక నాయకులు, అసిస్ట్ మరియు మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు. సురక్షితమైన తాగునీటిని అందించడానికి అసిస్ట్ మరియు ఓఎన్‌జీసీ చేపట్టిన చొరవపై స్థానికులు హర్షంవ్యక్తం చేశారు.

డీఎస్సీ అభ్యర్థులకు సన్మానం...

కూటమి ప్రభుత్వం సాధించిన మరో ఘనత అయిన మెగా డీఎస్సీకి ఎంపికై, ఇటీవలే ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన అభ్యర్థులతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా సమావేశమై అందరినీ ఘనంగా సన్మానించారు.

సినీ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-తెనాలి : సినిమాల్లో వేషాలు ఇస్తామంటూ ఆంధ్రప్రదేశ్‌లో యువతను ఆర్థికంగా శారీరకంగా మోసాలు చేస్తున్న ముఠా పట్ల యువతీ యువకులు అప్రమత్తంగా ఉండాలని, సినిమా మోజుతో యువత మోసపోవద్దు అని మా-ఏపి వ్యవస్థాపకులు, మూవీ ఆర్టిస్ట్ అసోసి యేషన్ ఆధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా హెచ్చరించారు. గుంటూరు జిల్లా, తెనాలిలోని మా-ఏపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆడిషన్ల పేరుతో సామాజిక మాధ్యమాల ద్వారా యువతను ఆకర్షిస్తూ మోసగిస్తున్నారని అలాంటి ముఠాలు ఆంధ్రలోని ఒంగోలు, విశాఖ, తిరుపతి, మంగళగిరి, విజయవాడ పట్టణాలలో ఇప్పటికే ఆడిషన్లు పెట్టి యువతను మోసాలకు గురిచేశారన్నారు. వాస్తవంగా సినిమాలు తీసే కంపెనీలు వారి ప్రొడక్షన్ మేనేజర్ ద్వారా స్క్రిప్ట్‌లోని పాత్రలకు సరిపడ ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటారని తెలిపారు. డివిజన్ పరిధిలో కూడా ఇలాంటి మోసాలకు గురైన బాధితులు మా-ఏపి కార్యాలయానికి వచ్చి కన్నీటి పర్యంతం అయ్యారని అలాంటి యువత అక్కడ పోలీసు వారికి ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆడిషన్లు పెట్టే వారి గురించి పోలీసువారికి ముందస్తు సమాచారం అందిస్తే కొంతవరకు మోసాలను అరికట్టే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

శరణాలయం బాలబాలికలకు అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో గతంలో ఇదే శరణాలయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా శరణాలయంకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, టీడీపీ నాయకులు పింజర్ల రాజు, బిట్రా కోటేశ్వరరావు, యేమినేని మోహన్, టంటం కోటేశ్వరరావు, బిట్రా నాని, కాట్రు కృష్ణ, లక్ష్మణ్, జొన్నాదుల జగదీష్, బాకా సాయి, నాని, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

నవులూరులో వృద్ధులకు అన్నదానం

నవులూరు రైల్వే గేట్ సమీపంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుపుతున్న స్మైల్ ఓల్డేజ్ హోమ్‌లో జిల్లా టీడీపీ పద్మశాలియ సాధికారిక సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రుద్రు మురళి, తన్నీరు కృష్ణ, బాపనపల్లి ప్రసాద్, కాట్రు కృష్ణ, గోసాల రాఘవ, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, హోమ్ నిర్వాహకురాలు కాగితాల స్వాతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన మారడమే నిజమైన మార్పు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మన ఆలోచన మారితే అదే నిజమైన మార్పు అని యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పూర్వ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వెంకటేష్ కుమార్ తెలిపారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో సైకాలజీ టీమ్, సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన 'వరల్డ్ మెంటల్ హెల్త్ డే - 2025' వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని 'హీలింగ్ మైండ్స్' అనే థీమ్‌తో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేష్ కుమార్ మాట్లాడుతూ మార్పు లేని మార్పును గుర్తించగల దృష్టి కలిగి ఉండాలి. ప్రతి వ్యక్తి తన విజయానికి తానే అనుమతి ఇవ్వాలి. విజయానికి స్వయంగా అనుమతి ఇవ్వడం ద్వారా మనలోని సామర్థ్యాన్ని వెలికితీయవచ్చని అన్నారు. మానవ మేధస్సు మూడు స్థాయిలలో పనిచేస్తుం దని, స్పృహ, ఉపస్పృహ, అవచేతన ఈ స్థాయిలను అర్థం చేసుకున్నప్పుడు భావోద్వేగాలను నియం త్రించే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లా డుతూ ప్రస్తుత కాలంలో 90 శాతం విద్యార్థులు సెల్‌ఫోన్‌లలో ఇరుక్కుపోయి సమయాన్ని, ఆరో గ్యాన్ని, ఆలోచనలను వృథా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొబైల్ వాడకం అవసరమైన పరిమితుల్లో మాత్రమే ఉండాలని సూచించారు. వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో ముగిసిన వరల్డ్ మెంటల్ హెల్త్ వారోత్సవాలు

సమాజహితం కోరే కవులు, రచయితలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-మంగళగిరి : సమాజహితం కోసం కవిత్వం, రచనలు చేసే ప్రసిద్ధ కవులు, రచయితలు మంగళగిరిలో ఉండటం స్ఫూర్తిదాయకమని ప్రము ఖ తెలుగు సినీ, బుల్లితెర గేయ రచయిత మౌనశ్రీ మాలిక్ అన్నారు. ఆదివారం మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్ రాయల్ బాంకెట్‌లో మంగళగిరి సాహి తీ కళావేదిక ఆధ్వర్యంలో గోలి మధు రచించిన రెండు కవిత సంపుటాల ఆవిష్కరణ ఉత్సవం జరి గింది. కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్ష తన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మౌనశ్రీ మాలిక్ హాజరయ్యారు. గోలి మధు రచించిన ఎదు రీత పుస్తకాన్ని ఆంధ్ర నాటక కళా సమితి అధ్య క్షులు నన్నపనేని నాగేశ్వరరావు ఆవిష్కరించారు. పుస్తకాన్ని స్వర్గీయ నన్నపనేని లక్ష్మికి అంకితం చేశా రు. గోలి మధు కవితలపై సాహితీ విమర్శకులు ఏ.రాజా హుస్సేన్ విశ్లేషణ చేసి, కవితా విశ్లేషణ పుస్తకం రూపంలో ఆవిష్కరించడానికి మౌనశ్రీ మాలిక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్ర మంలో మంగళగిరి వీటీజేఎం - ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలల సెక్రటరీ దామర్ల వెంకట నరసింహ, మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖ కృష్ణ అర్జునరావు, పొట్లబత్తుని లక్ష్మణరావు, తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్ళు, కంచర్ల కాశయ్య, వల్లభనేని వాణి, దామర్ల కుబేర స్వామి, గాజుల శ్రీనివాస రావు, అలకతారావు, సందుపట్ల భూపతి, గోలి సొమ్మ, కౌతరపు కవిత, కౌతరపు రామచంద్రరావు, శిరందాసు నాగార్జున, కేశంనేని అనిత తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి సాహితీ కళావేదిక కళాకారులు ఆలపించిన గేయాలు హర్షజనకంగా నిలిచాయి. రావి రంగారావు రచించిన అమరావతి గీతాన్ని గాయకుడు కౌతరపు రామచంద్రరావు గానం చేసి, సభికుల నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు.

నేడు జీఎస్టీపై సెమినార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగం గా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల భవిష్యత్ ఆర్థిక ధోరణులు" అంశంపై ఆర్థిక నిపుణులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలతో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెమినార్ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జీఎస్టీ, జీఎంసీ అధికారులు పాల్గొంటారని, నగరంలోని చార్టర్డ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలు పాల్గొని చర్చలో పాల్గొని, తమ సూచనలు, అభిప్రాయాలు తెలియచేయాలని కోరారు.

వణికిస్తున్న 'మెలియాయిడోసిస్' వ్యాధి

పల్నాడులో పలు కేసులు నమోదు
అప్రమత్తంగా ఉండాలని సూచన

విశాలాంధ్ర-మాచర్ల : ఇప్పటివరకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక వ్యాధులకు తోడు కొత్త రకమైన మూరో ల్డేరియా సూడోమలై బ్యాక్టీరియాతో వస్తున్న 'మెలియాయిడోసిస్' వ్యాధి ప్రజలను వణికిస్తోంది. ఇటీవల గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మెలియాయిడోసిస్ వ్యాధి లక్షణాలతో కేసులను గుర్తించగా, తాజాగా వెల్దుర్తి మండలం దావుపల్లి తండాకు చెందిన రామావత్ హరియానాయక్‌కు అదే వ్యాధి నిర్ధారణ కావడంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది భారీ వర్షాలు కురవడంతో దోమల ఉధృతి పెరిగి విపరీతంగా మలేరియా, టైఫాయిడ్ కేసులు నమోదయ్యాయి. సీజన్ ప్రారం భంలోనే దోమల పట్ల ప్రజలను అప్ర మత్తం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిం చడంతో ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారంటూ పలువురు వాపోతు న్నారు. పారిశు ధ్యం క్షీణించడంతోటే దోమల ఉధృతి పెరిగి ప్రైవేటు వైద్యశాలలు సైతం మలేరియా, టైఫాయిడ్ వ్యాధులతో కిట కిటలా డుతుంటే నామమాత్రపు చర్యలు చేపట్టారని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యాధి బారిన పడకుండా ప్రభుత్వా ధికారులు ముందు గానే అప్రమత్తమై, కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ముందస్తు చర్యలు చేపడుతున్నాం: డాక్టర్ కేపీ చారి

మెలియాయిడోసిస్ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కేపీ చారి కోరారు. ఈ వ్యాధి సోకకుండా ఇళ్ల పరిసర ప్రాంతాలలో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని, మంచి ఆహారం తీసుకోవాలన్నారు. ఈ బ్యాక్టీరియా మట్టి, బురద ద్వారా వ్యాపిస్తుందని, ప్రతిఒక్కరూ కాచి వడపోసిన నీటిని తీసుకోవాలన్నారు. చంకలు లేదా గజ్జలలో బిళ్ళలు కట్టడం, కాళ్లకు లేదా చేతులకు పుండ్లు పడటం, తీవ్రమైన జ్వరం, జలుబు, దగ్గు, వంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనబడితే వెంటనే వైద్యశాలను సంప్రదించాలన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గుంటూరు వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 202/2024

పిటీషన్ :
Mandalaneni Jawahar Lal ....వాది
ఎదిరి
Kondaveeti Srinivasa Rao ....ప్రతివాది

To,
Kondaveeti Srinivasa Rao, S/o. Chinna Raja Rao, Door No. 8-12-12/B, 9th Line, Nehrunagar, Guntur.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారి ఆర్డరువేస్తూ మీ హాజరు కొరకు ది.23-10-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉ.గం॥10-30ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షమున విచారించి తీర్మానించ బడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది. 23-10-2025.

KALYAN DILEEP SUNKARA,
K. SHARMILA RENU,
వాది తరుపు అడ్వకేట్స్, గుంటూరు/హైదరాబాద్
సెల్ : 7013130604

సీపీఐ నాయకుడు అన్నం లక్ష్మయ్య మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు ప్రాంతానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు అన్నం లక్ష్మయ్య(65) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున దాచేపల్లిలో ఇంటి వద్ద మృతి చెందారు. పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. భూ పోరాటాల్లో పాల్గొన్నారు. దాచేపల్లి శాఖ కార్యదర్శిగాను, మండల పార్టీ కార్యదర్శిగాను పనిచేశారు. గామాలపాడులోని సిమెంట్ కర్మాగారంలో సివిల్ కాంట్రాక్టర్‌గా కూడా చేశారు. పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సభ్యుడుగాను, ఏఐటీయూసీ సభ్యుడుగా కూడా పనిచేశారు. పార్టీ పరంగా స్థానిక సంస్థలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం చురుగ్గా పనిచేశారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సీపీఐ నేతలు షేక్ హుస్సేన్, మందపాటి రమణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, కొమెర వెంకట్రావు, బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, ఎడ్ల భాస్కర్, కోళ్ళూరి నరసింహారావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా అన్ని పార్టీల నాయకులతో పాటు స్థానిక ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీలు కూడా ఆయన మృతదేహాన్ని సందర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ సంతకాల ఉద్యమం

విశాలాంధ్ర-మంగళగిరి: ఓటర్ల జాబితాలో అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టింది. మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించి గ్రామ వాసుల నుంచి సంతకాలు సేకరించారు. మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఓటర్ల జాబితాల్లో మార్పులు చేసి ఓటు చోరీకు పాల్పడిందని, నిజమైన ఓటర్ల హక్కు నష్టపోయిందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు సంఘం చైర్మన్ రెమినిశెట్టి హనుమంతరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

నగరంలో హీరో కిరణ్ అబ్బవరం సందడి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సినిమా ప్రమోషన్‌లో భాగంగా గుంటూరు నగరంలోని బర్మాస్ మండిలో 'కె ర్యాంప్' సినిమా హీరో కిరణ్ అబ్బవరం ఆదివారం సందడి చేశారు. ఈ నెల 18వ తేదీన సినిమా విడుదల అవుతుందని, కుటుంబ సమేతంగా ఈ 'కె ర్యాంప్' సినిమాను చూడాలని ఆయన కోరారు. ఈ సినిమా పూర్తిగా హాస్యంతో కూడుకున్న సినిమా అని, కుటుంబ సమేతంగా ఈ సినిమాను చూడవచ్చునని అన్నారు. సినిమా మొదటి నుంచి చివరివరకు చూసి కడుపుబ్బ నవ్వుతారని వివరించారు. నా సినిమాలను చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా నా సినిమాలపై మీ ప్రేమాభిమానాలు చూపాలని కోరారు.

రేపు కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్‌పై ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "బిల్డింగ్ డెవలపర్స్ మరియు కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్" అంశంపై క్రెడాయ్, నరెడ్కో, బిఏఐ సభ్యులు, బిల్డర్లు, డెవలపర్లు, కాంట్రాక్టర్లు, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సప్లయర్లు (సిమెంట్, పెయింట్స్, ఇంటీరియర్, ఎక్స్టీరియర్), హార్డ్‌వేర్ షాపులు, ఇతర సంబంధిత వ్యక్తులకు ఎగ్జిబిషన్, అవగాహన కార్యక్రమం ఈ నెల 14 ఉదయం 10 నుండి సాయంత్రం 7 గంటల వరకు ఏసి కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని జీఎస్టీ అనుగుణ ఇన్వాయ్సింగ్ విధానం, ధర పారదర్శకతను ప్రతిబింబించే విధంగా ఆయా సంస్థల స్టాల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని, స్టాల్స్ కోసం నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ రాంబాబు (98499 08390) ని సంప్రదించవచ్చని తెలిపారు.

ఎంపీ సార్.. పెదకూరపాడులో హైదరాబాద్ రైళ్లు ఆపించరూ..

విశాలాంధ్ర-పెదకూరపాడు : గుంటూరు-హైదరాబాద్ మధ్య నడిచే పల్నాడు, రేపల్లె ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పెదకూరపాడు స్టేషన్‌లో హాల్ట్ ఇచ్చేలా ప్రయత్నించాలని కోరుతూ గ్రామస్తులు పల్నాడు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును ఆయన నివాసంలో ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. గత ఏడాది విజయవాడలో జరిగిన దక్షిణమధ్య రైల్వే జోనల్ సమావేశంలో జనరల్ మేనేజర్ ఒక్క ఎక్స్‌ప్రెస్‌కు అయినా హాల్ట్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకూ ఆ హామీ అమలు కాలేదు. ఈ విషయమై ఎంపీ దేవరాయలు మరోసారి స్పందించాలని సంబంధిత అధికారులతో మాట్లాడాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఎంపీ స్పందిస్తూ తప్పనిసరిగా మరోసారి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్‌కు కూడా వినతిపత్రాన్ని ఇవ్వమని సూచించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ, క్రోసూరు మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు బెల్లంకొండ రామగోపాలరావు, జిల్లా టీడీపీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, పల్నాడు జిల్లా రైతు సంఘం కార్యదర్శి భావ్యం ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు వడ్డమూడి అప్పారావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మాదినేని సుధాకర్ పాల్గొన్నారు.

నిధులు మంజూరుకు సర్పంచ్ వినతి..

పెదకూరపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ, బీసీ, ముస్లిం, ఓసీ కాలనీల్లో డైనేజీ కాల్వల నిర్మాణానికి, విద్యుత్ లైన్ల నిర్మాణానికి నిధుల కొరత ఉందని, ఎంపీ గ్రాంట్స్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు అందించినట్లు సర్పంచ్ గుడిపూడి రాజు తెలిపారు.

కోట సంతకాలతో
కూటమి కోటలు బీటలు: అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కోటి సంతకాలతో కూటమి కోటలు బీటలు వారడం ఖాయమని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెల్లుబుకుతున్న ప్రజాగ్రహ జ్వాలల్లో ప్రభుత్వం మాడి మసి అవక తప్పదని ఆయన తేల్చిచెప్పారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపు మేరకు వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే ప్రభుత్వ దుర్మార్గపూరితమైన విధానాలకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అప్పిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నమ్మకానికి ప్రతిరూపం వైఎస్ జగన్ అయితే.. నయవంచనకు నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. జగన్ తన హయాంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తెచ్చి పెడితే.. వాటిని చంద్రబాబు అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండా రవీంద్రనాథ్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్, రీజనల్ కో ఆర్డినేటర్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకోవాలి: జేసీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సమాచార హక్కు చట్టంపై ప్రజలం దరూ అవగాహన పెంచు కోవాలని, అదేక్రమంలో ప్రభుత్వ అధికారులు కూడా తెలుసుకోవాలని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలైన సందర్భంగా స్థానిక లాడ్జి సెంటర్‌లో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు ఈమని హనుమంతరావు ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ జరిగింది. ర్యాలీ ప్రారంభానికి ముందు జిల్లా జాయింట్ కలెక్టర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి అరండల్‌పేట పోలీస్ స్టేషన్ వరకు ప్రజలతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ జాయింట్ కలెక్టర్‌కి భారత రాజ్యాంగం ప్రతిని బహుకరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 2005 అక్టోబర్ 12న సమాచార హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. డాక్టర్ మాకిరి సుధ పాడిన చైతన్య గీతాలు ఆకట్టుకున్నాయి.

రాత్రి వేళల్లో 'ప్రత్యేక డ్రైవ్': ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే వారిపై ప్రత్యేక డ్రైవ్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా 'ప్రత్యేక డ్రైవ్' నిర్వహించి రాత్రి సమయాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ అనవసరంగా రోడ్లపై తిరుగుతూ ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 'టౌన్ న్యూసెన్స్ యాక్ట్' ప్రకారం మొత్తం 106 మందిపై 104 కేసులు నమోదు చేసి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మద్యం సేవించి రాత్రి వేళల్లో రోడ్లపై తిరగడం వలన గొడవలు, అల్లర్లు, దొంగతనాలు, ఇతర నేరాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు రాత్రి సమయాల్లో అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి, కఠినంగా వ్యవహరిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీ విధులను బలోపేతం చేసి, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణలు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్స్ ఉన్నవారు ఏవైనా సంఘటనల్లో పాల్గొంటే, కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రాత్రి సమయాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్నవారు గానీ, ప్రజా శాంతికి భంగం కలిగించే వ్యక్తులు గానీ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ సూచించారు.

ప్రశ్నించేతత్వం అలవరచుకోవాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్య ద్వారా విద్యార్థుల ప్రశ్నించే లక్షణం అలవాటు చేసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి కోరారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గుంటూరులోని ఏసీ కళాశాల అసెంబ్లీ ప్రాంగణంలో మానవత సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ శిక్షణ, సభ ఆదివారం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సభకు మానవత సెక్రెటరీ కె.సతీష్ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అనేక అన్వేషణలకు ప్రశ్నించడమే మూల కారణమని తెలియజేశారు. ఒక క్రమ పద్ధతిలో కావాలనుకున్న లక్ష్యం చేరటానికి ప్రస్తుతం ఉన్న లక్షణాలు సరిపోకపోతే అవసరమైన లక్షణాలు సాధన ద్వారా నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల అభివృద్ధి అన్ని రంగాలలో దేశ అభివృద్ధికి సంకేతమని, ఆడపిల్లలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తాను అనుకున్న లక్ష్యానికి చేరుకొని అభివృద్ధి చెందాలని కోరారు. 2024 ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పొందిన శ్రీ పినపాటి ప్రభుదాస్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ విద్యార్థులను షీల్డ్, శాలువాతో ఎమ్మెల్యే గల్లా మాధవి ఘనంగా సత్కరించారు. 2025 సంవత్సరంనకు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉచిత ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ ప్రధానం చేశారు. మానవత సభ్యులు గల్లా మాధవిని షీల్డ్, శాలువా, మొక్కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, డైరెక్టర్ చావ లక్ష్మీ సామ్రాజ్యం, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కల్పన, కే.పావని, కె.అనిత, జి.రత్న శేఖర్, ఫ్యాకల్టీ గేరా ప్రకాష్, బేతపూడి మంగారావు, కె.శ్రీనివాసరావు, అరుణాచలం, రాధాకృష్ణ, శివాజీ, రెహమాన్, శ్రీలక్ష్మి, ఏసీ కళాశాల ప్రిన్సిపల్ కె.మోసెస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.